3 గంటలు నరకం



మల్లాపూర్: మల్లాపూర్ ఎస్ఎఫ్‌సీ(బిడ్జి) వంతెనపై ఓ స్కూల్ బస్సు మంగళవారం ఉదయం ఆగిపోయింది. దీంతో మల్లాపూర్ ఎలీఫెంట్ సర్కిల్ నుంచి మల్లాపూర్ జనప్రియ బస్టాప్ వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. 3 గంటల పాటు వాహనదారులు ట్రాఫిక్‌లో ఇరుక్కున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, స్కూల్ పిల్లలు, ఆఫీసులకు వెళ్లే వారు నరకయాతన అనుభవించారు. ట్రాఫిక్ పోలీసులు, నాచారం పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేయడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. ఫిట్‌నెస్ సరిగ్గా లేని స్కూల్ బస్సులు రోడ్డుపైకి వస్తుంటే ఆర్టీఏ అధికారులు ఏంచేస్తున్నారని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

డ్రగ్స్.. బీకేర్‌ఫుల్



అల్వాల్: రాచకొండ కమిషనరేట్ పరిధిలోని సైనిక్‌పురి భవన్స్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్‌తో కలిగే అనర్థాలు, సైబర్ క్రైమ్స్ పట్ల అప్రమత్తంగా ఎలా ఉండాలనే అంశంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఏసీపీ(ఐఏఎస్) రేష్మిపెరుమాళ్, నేరేడ్‌మెట్ సీఐ నర్సింహస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్స్ ఎలా జరుగుతాయి..? వానికి ఎలా అరికట్టాలి? యువత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

క్లుప్తంగా

కేలండర్ ఆవిష్కరణ



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ సంతోష్‌కుమార్ తదితరులు

గౌతంనగర్: తెలంగాణ రాష్ట్ర సోలార్ అసోసియేషన్ అధ్యక్షుడు బుర్ర అశోక్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన కేలండర్‌ను రాజ్యసభ సభ్యులు జోగునపల్లి సంతోష్ కుమార్, సివిల్ సప్‌లైయ్ చైర్మన్ రవీందర్‌సింగ్ చేతులమీదుగా మంగళవారం ప్రగతి భవన్‌లో ఆవిష్కరించారు.

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం రూపొందించిన కేలండర్‌ను మంగళవారం సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తూళ్ల భిక్షపతిగౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్రెముల శ్రీనివాస్‌గౌడ్, సతీష్ గౌడ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం కేలండర్ ఆవిష్కరిస్తున్న సభ్యులు

అభివృద్ధి పనులకు ప్రాధాన్యం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్: పాత రామంతాపూర్‌లోని బొడ్రాయి సెంటర్ వద్ద మంగళవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకటరావు రూ.7 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా డివిజన్‌లోని అన్ని బస్తీ, కాలనీల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు బుర్ర రాజేశ్వర్, సుధాకర్, నాగేష్ పాల్గొన్నారు.

బస్తీ దవాఖానా ఏర్పాటు చేయాలని వినతి



కలెక్టర్ హరీష్‌కు వినతిపత్రం అందచేస్తున్న కార్పొరేటర్ సునీత

మౌలాలి: మౌలాలి డివిజన్ భరత్‌నగర్‌లో బస్తీ దవాఖానా ఏర్పాటు చేయాలని కోరుతూ కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్ మంగళవారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ హరీష్‌కు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.

బల్కంపేట ఎల్లమ్మ సేవలో..



హబ్సిగూడ: బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, హబ్సిగూడ మాజీ కార్పొరేటర్ బేతి స్వప్నరెడ్డి కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కుటుంబసభ్యులు అనితరెడ్డి, మాధవిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవికుమార్, రవీందర్‌రెడ్డి, శివ తదితరులు ఉన్నారు.

నియామకం



రామంతాపూర్: రాష్ట్ర మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర కో–ఆర్డినేటర్‌గా రామంతాపూర్‌కు చెందిన సీనియర్ న్యాయవాది కేఎస్‌వీ.రావు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము ప్రవీణ్‌కుమార్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమలో హైకోర్టు అడ్వకేట్లు కొండస్‌పల్లి గిరిబాబు, మాచర్ల విష్ణువర్ధన్, భూపతి, సతీష్ పాల్గొన్నారు.

పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు

ఘనంగా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలు



సాయినగర్‌లో రక్తదాన శిబిరంలో పెద్దఎత్తున అభిమానులు

గౌతంనగర్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్‌బాబు హాజరై మొక్కలు నాటి వికలాంగులకు ట్రైసైకిళ్లు, తల్లిదండ్రులు లేని పిల్లలకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఆర్థిక సాయం అందజేశారు.

- మల్కాజిగిరి సాయినగర్ చౌరస్తాలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీతాయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మైనంపల్లి రోహిత్ హాజరై కేక్ కటింగ్ చేశారు. అనంతరం షికారు మల్లయ్య గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పరిశీలించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- మల్కాజిగిరి చౌరస్తాలో మల్కాజిగిరి సర్కిల్ చికెన్ షాపు ఓనర్స్ అసోషియేషన్ ప్రతినిధులు రాజు, విజయ్, అజయ్‌ల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేంకుమార్ ఆధ్వర్యంలో పిల్లలకు పండ్లు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

మైనంపల్లి జన్మదిన వేడుకలు

అల్వాల్: అల్వాల్ సర్కిల్‌లోని పలు ప్రాంతాల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. అనంతరం లేబర్ అడ్డాలో మైనంపల్లి తనయుడు శశాంక్‌తో కలిసి అన్నదానం చేశారు. మచ్చబొల్లారం డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.



వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న మైనంపల్లి రోహిత్‌బాబు



మల్కాజిగిరిలో కేక్ కటింగ్ చేస్తున్న చికెన్‌షాపు ఓనర్స్ అసోషియేషన్ ప్రతినిధులు



మచ్చబొల్లారంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

ప్రజాసేవలోనే సంతృప్తి



మున్సిపల్ సిబ్బందికి బట్టలు పంపిణీ చేస్తున్న మేయర్

బోడుప్పల్: ప్రజలకు సేవ చేయడంలోనే రాజకీయ నాయకులకు నిజమైన ఆనందం ఉందని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు బొమ్మక్ బాలయ్య పుట్టిన రోజు పురస్కరించుకుని మంగళవారం బాలయ్య గార్డెన్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ముగ్గులు పోటీలు నిర్వహించారన్నారు. గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రదానం చేశారు. బాలయ్య పుట్టిన రోజు పురస్కరించుకుని మున్సిపల్ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవిగౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి, కార్పొరేటర్ బొమ్మక్ సుగుణ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు షురూ..



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సునీత

మౌలాలి: న్యూమారుతీనగర్‌లో రూ.18 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను మంగళవారం కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మౌలాలి డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని, ఏ సమస్యనైనా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. మల్కాజిగిరి బీజేపీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, కాలనీ అధ్యక్షుడు కుమార్, కాలనీవాసులు మాధవాచారి, రాజారావు, సయ్యద్ అలీ, పద్మావతి, నర్సింగ్‌రావు, సుధాకర్, సాయి, రాఘవేంద్రరావు, బీజేపీ నాయకులు శివకుమార్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, నటరాజ్, జహంగీర్, రమణనాయుడు, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలి



అధికారులతో కలిసి డివిజన్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ గీత

ఉప్పల్: అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ, మల్లికార్జున నగర్ తదితర ప్రాంతాల్లో సర్కిల్ ఈఈ నాగేందర్, స్థానికులతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లికార్జున్ నగర్‌లో సివరేజ్ పైపులైన్ పనులు, బీరప్పగడ్డ వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బన్నాల ప్రవీణ్, కొండల్‌రెడ్డి, రామానుజం, బాలు, శ్యామ్, బీరప్పగడ్డ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి లైన్ క్లియర్



హనుమసాయినగర్‌లో స్థానికులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ రజితారెడ్డి

ఉప్పల్: ఉప్పల్ డివిజన్ హనుమసాయినగర్‌లో రూ.84.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎట్టకేలకు అడ్డంకులు తొలిగాయి. కొందరు కాలనీవాసులు అడ్డు చెప్పడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. దీంతో మంగళవారం డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి చొరవ తీసుకుని మాజీ కార్పొరేటర్ పరమేశ్వర్‌రెడ్డి, సర్కిల్ ఈఈ నాగేందర్, కాలనీవాసులతో కలిసి పర్యటించారు. వారి అనుమానాలను నివృత్తి చేయడంతో రోడ్డు పనులకు అడ్డు తొలిగిపోయింది. వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో దుబ్బ లక్ష్మారెడ్డి, బజారు మురళీకృష్ణ, హనుమంత్‌రెడ్డి, కట్ట కృష్ణారెడ్డి, అన్వర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: మరమ్మతుల కారణంగా 33/11 కేవీ సాయినగర్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ మైలారం స్వామి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు మారుతీనగర్, శివపురి కాలనీ, రెడ్డీస్ కాలనీ, వివేకానందనగర్, టెలిఫోన్ కాలనీ, బీఎల్‌నగర్, లెక్చరర్స్ కాలనీ, శ్రీలక్ష్మినగర్, ఉదయ్‌నగర్, విజయపురి, సరస్వతినగర్, ఎస్‌బీఎస్ కాలనీ, రాంరెడ్డినగర్, భీంరెడ్డినగర్, ఆనంద్‌నగర్, సూరజ్‌నగర్, మహాలక్ష్మినగర్, బాలచిత్తారినగర్, ఎస్‌బీఆర్ కాలనీల్లో కరెంటు ఉండదన్నారు.

ఉప్పల్ డివిజన్‌లో నేడు నీటి సరఫరా బంద్

ఉప్పల్: ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు జరుగుతున్న దృష్ట్యా తాగునీటి పైపులైన్లు మారుస్తున్నందుకు ఉప్పల్‌లో డివిజన్‌లోని కొన్ని ప్రాంతాల్లో తాగు నీటి సరఫరాకు బుధవారం అంతరాయం ఉంటుందని జలమండలి మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఉప్పల్ కరుమానగర్, శాంతినగర్, విజయపురి కాలనీ, హనుమసాయినగర్, సాయిబాబా కాలనీ, లక్ష్మారెడ్డినగర్, సరస్వతి కాలనీ, సూర్యానగర్ కాలనీల్లో నీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పనిసరి



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవానీనగర్ కాలనీలో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను మంగళవారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. బాక్స్ డ్రైన్ పనుల్లో నీటి పైపులైన్ అడ్డుగా జాయింట్ ఉన్నందున పైపులైన్ జాయింట్ లేకుండా నూతన పైపులైన్ వేయాలని అధికారులకు సూచించారు. జీహెచ్‌ఎంసీ ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, జలమండలి అధికారి సందీప్, కాలనీవాసులు మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మణిక్‌రెడ్డి, బాబుభాయ్, వాసుగౌడ్, పీఆర్.ప్రవీణ్, మల్లేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన పలువురిపై కేసు

మేడిపల్లి: కుటుంబ తగాదాతో దాడికి పాల్పడిన పలువురిపై కేసు నమోదైన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రశాంత్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఎర్రం సత్యనారాయణ, అతడి కుటుంబ సభ్యులు తండ్రి, తమ్ముళ్లతో తగాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో సత్యనారాయణ కుమారుడు ఎర్ర భార్గవ్(21) సోమవారం రాత్రి కాలేజీ నుంచి ఇంటికి వస్తుండగా సత్యనారాయణ తమ్ముళ్లు హరిందర్, లింగస్వామి, మహేందర్, లక్ష్మయ్య భార్గవ్‌పై దాడి చేసి గాయపర్చారు. అతడిని స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రిలో చేర్చారు. తనపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అభివృద్ధే ఎజెండా



నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్‌ను సన్మానిస్తున్న కాలనీవాసులు

మల్లాపూర్: నాచారం డివిజన్ న్యూరాఘవేంద్రనగర్‌లో ఇటీవల నూతనంగా సీసీ రోడ్డు వేయించినందుకు కాలనీవాసులు మంగళవారం జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాచారం డివిజన్ పరిధిలో అభివృద్ధే ఎజెండాగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. నాచారం డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానన్నారు. ఉప్పలయ్య, మదన్‌చారి, చక్రపాణి, తుల్జాబాయ్, అమరేందర్, విజయలక్ష్మీ, స్వరూప, రాంబాయి, శ్రీదేవి, రమాదేవి, ప్రసూన, బీఆర్ఎస్ నాయకులు మేకల ముత్యంరెడ్డి, విటల్‌యాదవ్, యాదగిరి, కిషన్‌నాయక్, విజయ్, రఫీక్, వాసు తదితరులు ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్య



భాస్కర్(ఫైల్)

అల్వాల్: ఆర్థిక ఇబ్బందులు, మద్యానికి బానిసైన వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. పోలీస్ స్టేషన్ పరిధిలోని శివానగర్ కాలనీలో నివాసముండే అలివేలు(32), భాస్కర్(37) భార్యాభర్తలు. అలివేలు టైలర్, భాస్కర్ డ్రైవర్. ఆర్థిక సమస్యల కారణంగా మద్యానికి బానిసయ్యాడు. సోమవారం రాత్రి బాత్‌రూమ్‌లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వాజ్‌పేయినగర్‌గా పేరు పెట్టాలని వినతి



డాక్టర్ లక్ష్మణ్‌కు వినతి పత్రం అందజేస్తూ..

గౌతంనగర్: రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్‌ను మంగళవారం మల్కాజిగిరికి చెందిన బీజేపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నేరేడ్‌మెట్ రైల్వే స్టేషన్‌కు వాజ్‌పేయినగర్‌గా పెట్టేందుకు కృషి చేయాలని, మల్కాజిగిరి రైల్వే స్టేషన్‌లో అజంతా ఎక్స్‌ప్రెస్, దేవగిరి, విశాఖపట్నం, షిరిడీసాయి ఎక్స్‌ప్రెస్‌లను నిలిపేవిధంగా కృషి చేయాలని వినతి పత్రం అందజేశారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లెల రవియాదవ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మంగేష్, రాష్ట్ర ఆర్‌టీఐ సెల్ కన్వీనర్ ఆర్.మణిరత్నం, బీజేపీ సీనియర్ నాయకులు సర్వేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



పక్కాగా.. ఇంటింటికీ కంటి వెలుగు



ప్రతి జాబితా తయారు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

మేడిపల్లి: కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చేపడుతున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పటిష్టంగా నిర్వహించేందుకు సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా మేయర్ ఆదేశాల మేరకు ఒకటో డివిజన్ పరిధిలో సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ కంటి సమస్యలు ఉన్న వారి వివరాలు సేకరించి జాబితా సిద్ధం చేస్తున్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవచ్చుకోవాలి



బోడుప్పల్: విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ రీజనల్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం విద్యార్థులచే నిర్వహించిన యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మంత్రుల ప్రమాణ స్వీకారంతో ప్రారంభమై ప్రజాసమస్యలైన బాలకార్మికులు, మహిళల రక్షణ భద్రతా చర్యలు, ఆహార నిల్వలు, దేశ రక్షణ వంటి ప్రధాన అంశాల ప్రశ్నలు ప్రతిపక్ష నాయకులు అడిగినప్పుడు మంత్రులు సమాధానం ఇవ్వడం వరకు నిర్వహించినట్లు వెల్లడించారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులకు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయని చెప్పారు. అకడమిక్ కో ఆర్డినేటర్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన నృత్యోత్సవం



మేడిపల్లి: రవీంద్రభారతి స్కూల్ బోడుప్పల్, ఈసీఐఎల్ బ్రాంచ్ వార్షికోత్సవం మంగళవారం సాయంత్రం లలిత గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా డీఈఓ ఐ.విజయకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అసిస్టెంట్ జోనల్ ఇన్‌చార్జి కిశోర్, డీన్ ఆఫ్ కర్మన్‌ఘాట్ ప్రమీల, డీన్ ఆఫ్ కేపీహెచ్‌బీ శ్రీలత, డీఐ క్రాంతి, రాజేష్, ప్రిన్సిపల్ రజిత తదితరులు ఉన్నారు.